జోనల్ ఆఫీసు (బెంగళూరు)

**సబ్ స్టాఫ్ నియామకం (2016 -17)**

| దరఖాస్తులు ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ 26.11.2016 న ప్రారంభమవుతుంది | ఆన్ లైన్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ : 16.12. 2016 |
|---|---|
| ఆన్ లైన్ / ఆఫ్ లైన్ ద్వారా ఫీజు చెల్లింపు : 26.11.2016 నుండి 16.12.2016 వరకు | |

దరఖాస్తు చేయడానికి ఇక్కడ నొక్కండి:

http://bengaluru.bobcareers.in లేదా www.bankofbaroda.co.in (ఉద్యోగాల విభాగం)

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీసు, బెంగళూరు క్రింద కనబరచిన వివరాల మేరకు సబార్డినేట్ స్థాయిలోని ఫుల్ టైం స్వీపర్- కం- ప్యూన్/ ప్యూన్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుచున్నది.

| రాష్ట్రం | ఉద్యోగం | ఖళీల సంఖ్య | ఎస్ సి | ఎస్ టి | ఓబి సి | యు ఆర్* | వీటిలో | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఓ హెచ్ | వి ఐ | హెచ్ ఐ | ఎక్స్ ఎస్ |
| తెలంగాణ | స్వీపర్ కం ప్యూన్ | 46 | 7 | 3 | 13 | 23 | 0 | 2 | 2 | 12 |

వివరణ: ఎస్ సి – షెడ్యూల్డ్ క్యాస్ట్, ఎస్ టి: షెడ్యూల్డ్ ట్రైబ్, ఓ బి సి: అదర్ బ్యాక్వర్డ్ క్యాస్ట్, యు ఆర్ – అన్ రిజర్వ్డ్, ఓ హెచ్: ఆర్థోపెడికల్లి హ్యాండిక్యాప్డ్ , వి ఐ: విజువల్లి ఇంపెయిర్డ్, హెచ్ ఐ: హియరింగ్ ఇంపెయిర్డ్, ఇఎక్స్ ఎస్: ఎక్స్ సర్వీస్ మెన్

<u>తెలంగాణ లో జిల్లావారీగా ఖాళీలు:</u> వరంగల్, సూర్యాపేట, సిర్సిల్ల, సిద్దిపేట, పెద్దపల్లి, నిజామాబాద్, నిర్మల్, నల్లగొండ, మంచేరియాల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి

# ఎంపికయిన అభ్యర్థులు బ్యాంకు యొక్క పాలనా వ్యవస్థ అవసరాల మేరకు ఎ జిల్లాలలోని ఖాళీలలో నియమింపబడతారు

* ఎస్ సి/ ఓ బి సి అభ్యర్థులు అన్ - రిజర్వ్డ్ ఖాళీలకు కూడా దరఖాస్తు చేయవచ్చు. అయితే వారికి అన్- రిజర్వ్డ్ అభ్యర్థులకు నిర్దేశించిన నియమాలు అన్వయిస్తాయి.

**అర్హతా నిబంధనలు:**

వయస్సు:

16.12.2016 నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాలు పూర్తయి ఉండాలి అయితే 26 సంవత్సరాలు పూర్తి కాకూడదు. ఎస్ సి/ఎస్ టి/ ఓ బి సి/ పి డబ్ల్యు డి/ ఎక్స్ సర్వీస్ మెన్ అభ్యర్థులకు ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల మేరకు గరిష్ట వయోపరిమితి సడలింపబడును.

| వర్గం | గరిష్ట వయో పరిమితిలో సడలింపు |
|---|---|
| జనరల్ (అన్ రిజర్వుడు) | లేదు |
| షెడ్యూల్డ్ క్యాస్ట్/ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎస్ సి /ఎస్ టి | 5 సంవత్సరాలు |
| ఇతర వెనుకబడిన వర్గాలు (నాన్ క్రీమీ లేయర్) | 3 సంవత్సరాలు |
| వికలాంగులు (పి డబ్ల్యు డి) | 10 సంవత్సరాలు |
| వితంతువులు, డైవర్స్ పొంది మళ్లీ వివాహమాడకుండా, చట్టబద్ధంగా విడాకులు పొంది భర్త నుండి దూరంగా ఉన్నవారు | 9 సంవత్సరాలు |
| ఎక్స్ సర్వీస్ మెన్/ వికలాంగులైన ఎక్స్ సర్వీస్ మెన్ | సైనిక దళాలలో నికరంగా పనిచేసిన సంవత్సరాలు + 3 సంవత్సరాలు (ఎస్సి/ఎస్ టి కి చెందిన మాజీ సైనికులు 8 సంవత్సరాలు) అయితే గరిష్ట వయోపరిమితి 50 సంవత్సరాలు |
| 1.1.1980 నుండి 31.12.1989 వరకు జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో సాధారణంగా నివసించినవారు | 5 సంవత్సరాలు |
| 1984 కల్లోలాలలో బాధితులు | 5 సంవత్సరాలు |
| భోపాల్ కార్బైడ్ ఫ్యాక్టరీలో పూర్తిస్థాయి ఉద్యోగిగా ఉండి ఉద్యోగం నుండి తొలగింపబడినవారు. (మధ్యప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే వర్తిస్తుంది) | 5 సంవత్సరాలు |

గమనిక : (1) ఎస్ సి/ఎస్ టి/ఓబిసి అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి క్యుములేటివ్ విధానం క్రింద అంగీకరింపబడుతుంది. మిగతా వర్గాలలో ఏదైనా ఒకటికి సడలించిన వయోపరిమితి ప్రకారం అనుమతింపబడుతుంది

(2) నిర్దేశించిన 26 సంవత్సరాల గరిష్ట వయోపరిమితి సాధారణ స్థాయి అభ్యర్థులకు వర్తిస్తుంది

**విద్యార్హతలు**

- 10 వ తరగతి పరీక్ష లేదా తత్సమానమైన పరీక్ష ఉత్తీర్ణత
- అభ్యర్థికి స్థానిక భాషలో చదవడం, వ్రాయడం తెలిసిఉండాలి. ఆంగ్లభాషలో పరిజ్ఞానం ఉన్నవారికి అదనపు వెయిటేజి లభిస్తుంది

**దరఖాస్తు ఫీజు మరియు సమాచారం చార్జీలు (వాపసు ఇవ్వబడదు)**

| దరఖాస్తుదారుని వర్గం | ఫీజు మొత్తం/ సమాచారం చార్జీలు (వాపసు ఇవ్వబడదు) |
|---|---|
| ఎస్ సి/ ఎస్ టి/ పి డబ్ల్యు డి/ ఎక్స్- ఎస్ ఎం | రూ. 100 |
| సాధరణ/ ఓబిసి | రూ. 400 |

ఫీజు చెల్లింపు విధానం :

1. ఆన్ లైన్ చెల్లింపు: దరఖాస్తు ఫారం పైకం చెల్లింపు గేట్ వే తో సమన్వయం అయిన సందర్భంలో అభ్యర్థులు ఆన్ లైన్ విధానంలో ఫీజు చెల్లించే ఐచ్చికం కలదు. పైకం డెబిట్ కార్డులు (రూపే/వీసా/మాస్టర్ కార్డు/మాయిస్ట్రో) క్రెడిట్ కార్డులు ఇంతర్ నెట్ బ్యాంకింగ్, ఐ ఎం పి ఎస్, క్యాష్ కార్డులు మొబైల్ వాలెట్లు ఉపయోగించి స్క్రీన్ పై కోరిన వివరాలను కల్పించి పైకం చెల్లించవచ్చు..

2. ఆఫ్ లైన్ పేమెంట్ : (బ్యాంక్ ఆఫ్ బరోడా చలాన్) – అన్ లైన్ పోర్టల్ పై దరఖాస్తుఫారాన్ని పూర్తిచేసిన తర్వాత పోర్టల్ పైకం చెల్లింపునలు ఒక పే -ఇన్ – స్లిప్/ క్యాష్ ఓచర్/ చలాన్(బ్యాంక్ ఆఫ్ బరోడా చలాన్) ఈ ప్లే -స్లిప్ / క్యాష్ ఓచర్ / చలాన్ ను ఫీజును డిపాజిట్ చేయడానికి ఉపయోగించవలెను. దీనితో ఫీజు మొత్తం సవ్యంగా బ్యాంకు ఖాతాలో జమచేయబడుతుంది. దరఖాస్తుదారులు సమీపంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖకు వెళ్ళి దానంతటి అదే రూపొందిన పే - ఇన్- స్లిప్ ఉపయోగించి పైకం చెల్లించవచ్చు.

దరఖాస్తుల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ : 26.11.2016 నుండి 16.12.2016 వరకు

వేతనం స్కేలు ( అప్పటి రోజు)

రూ. 9560 – రూ. 18545 + డిఏ + హెచ్ ఆర్ ఏ + ఇతర అలవెన్సులు బ్యాంకులో ఎప్పటికప్పుడు అమలులో ఉండేవి

**<u>ఎంపిక విధానం</u>**

ఖచ్చితంగా ప్రతిభ ప్రాతిపదికగా పరీక్ష (ఆన్ లైన్) ఫలితం ఆధారంగా మాత్రమే.

<u>ఆన్ లైన్ విధానంలో నిర్వహింపబడే పరీక్ష నిర్వహణ విధానం ఇలా ఉంటుంది :</u>

| వరుస సంఖ్య | టాపిక్స్/ సబ్జెక్ట్ | మొత్తం మార్కులు | ఉత్తీర్ణతకు కనీస మార్కులలు | మొత్తం వ్యవధి |
|---|---|---|---|---|
| 1 | స్థానిక భాష లో పరిణితి/ కుశలత | 30 | 12 | 2 గంటలు |
| 2 | ఆంగ్లభాషలో పరిజ్ఞానం | 10 | 4 | |
| 3 | బ్యాంకింగ్ తోసహా సాధారణ స్థాయి అవగాహన | 20 | 8 | |
| 4 | ప్రాథమిక అంకగణితం/ సంఖ్యలు | 20 | 8 | |
| 5 | సైకోమెట్రిక్ పరీక్ష | 20 | 8 | |
| | మొత్తం | **100** | **40** | |

ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఎస్ సి/ ఎస్ టి వర్గాల అభ్యర్థులకు మార్కులలో 5% సడలింపు.

పైన పేర్కొన్న పరీక్షల్లో ఆంగ్లభాష అంశాలు మినహా వి ఆంగ్లం మరియు తెలుగు భాషలలో లభిస్తాయి.

పరీక్ష అంశాలను మార్చడానికి బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది. అలాజరిగితే ఆ విషయాన్ని వెబ్ సైట్ మూలంగా తెలియజేయబడుతుంది. పరీక్షకు సంబంధించిన వివరమైన సమాచారం చిరు పుస్తకరూపంలో అభ్యర్థులకు కాల్ లెటర్ తో సహా పంపబడుతుంది/ బ్యాంకు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొనవచ్చు.

**<u>డిస్ క్లెయిమర్:</u>**

**అభర్థి అవాస్తవికమైన సమాచారాన్ని పొందుపరచిన పక్షంలో / విధానాల ఉల్లంఘున జరిపిన పక్షంలో ఎంపిక ఏ దశలోనైనా వెల్లడయితే అబ్యర్థి ఎంపిక విధానం నుండి అనర్హుడుగా ప్రకటింపబడి, బ్యాంకు భవిష్యత్తులో నిర్వహించే ఏ పరీక్షకు కూడా అనుమతింపబడరు. ప్రస్తుత సెలెక్షన్ సందర్భంగా కనుగొనకపోయిన, తదుపరి దశలో కనుగొన్న యెడల కూడా వెనుకటి తేదీ నుండి పరిగణింపబడి అనర్హుడుగా నిర్ణయింపబడుతారు. ఈ విధనాన్ని ఏ కారణం చూపకుండా అభ్యర్థుల ఎంపికను రద్దు చేయడానికి బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.**

<u>ఈ ఎంపికకు సంబంధించి అన్ని అంశాలలో బ్యాంకు నిర్ణయం చివరిది. దానికి అందరు అభ్యర్థులు బద్ధులై ఉంటారు.</u>

---------------------------------------